## పాఠం 2

# పశ్చాత్తాపాన్ని కలిగించేందుకు దేవుని శిక్ష

## (హోషేయ 2)

దేవుడు ఇశ్రాయేలును తిరిగి తనతో సమకూర్చుకునేందుకు ఏంచేయమన్నాడో దేవుడు చెప్పిన విషయాలను హోషేయ 2వ అధ్యాయంలో చూస్తున్నాము. ఈ అధ్యాయం హోషేయ 3లో చెప్పబడిన పద్య అలంకారమునకు సమానమైనది.

**తన ప్రజలకు దేవుని విన్నపము (2:1, 2-3)**

ఆత్మీయ వ్యభిచారం మానివేయమని దేవుడు ఇశ్రాయేలును కోరుతున్నాడు.

> [1]మీరు నా జనులని మీ సహోదరులతోను జాలి నొందిన వారని మీ స్వదేశీయులతోను మీరు చెప్పుడి, [2]నేను దాని బట్టలను పెరికి వేసి పుట్టిన నాటివలె దానిని దిగంబరురాలినిగా చేసి, పాడుపట్టి ఎండిపోయిన భూమి వలెను ఉంచి, దప్పి చేత లయపరచకుండునట్లు, [3]మీ తల్లి పోకిరి చూపు చూడకయు దాని స్తనములకు పురుషులను చేర్చుకొనకయు నుండునట్లు మీరు ఆమెతో వాదించుడి; అది నాకు భార్య కాదు, నేను దానికి పెనిమిటిని కాను.

ప్రవక్త తన తోటి ఇశ్రాయేలీయులను "అమ్మీ" అని అనగా "నా జనులు" అని మరియు "రూహామా" అనగా "జాలినొందినవారు" అని పిలిచేందుకు ఆజ్ఞాపించబడ్డాడు (2:1).[1] ఈ మాటల ద్వారా హోషేయ మరియు గోమెరు (1:6, 9) పిల్లల పేర్ల ద్వారా ఇశ్రాయేలు మీద నున్న శాపం తిరుగ మార్చబడింది. దేవుడు శపించిన ఇశ్రాయేలును తిరిగి ఆశీర్వదించు సమయాన్ని దేవుడిక్కడ చూస్తున్నాడు.

అయితే, ఆ ఆశీర్వాదం తిరిగి రావాలంటే, ప్రజలు విగ్రహాలను తిరస్కరించాలి, ఇశ్రాయేలు తన వ్యభిచారం నుండి వెనుదిరుగునట్లు ఆమెతో "వాదించుమని"[2] లేక ఇశ్రాయేలును, "తల్లిని" గద్దించమని శేషముగా మిగిలియున్న నమ్మకమైన వారికి దేవుడు చెప్తున్నాడు (2:2). ఇశ్రాయేలు అలంకార రూపంగా దేవుని వధువుగా చెప్పబడింది. ఆమె ఇతర దేవతలను ఆరాధించడం ద్వారా వ్యభిచారం చేసింది. గోమెరు ఇతరులను ప్రేమించి హోషేయను విడచిపెట్టినట్లు (చూడండి 3 అధ్యాయం) ప్రజలు కూడా తమ ప్రేమను ఇతరులకు ఇచ్చారు. దేవుడు తన ప్రజలను దీవించుటకు ముందు వారు తమ ఆత్మీయ వ్యభిచార నిమిత్తమై పశ్చాత్తాపపడాలి.

మిగిలిన అధ్యాయం అంతా ఇశ్రాయేలు పశ్చాత్తాపం పొందేందుకు దేవుడు ఏంచేయమన్నాడన్న విషయాన్ని చెప్తుంది.

**దేవుడు తన ప్రజలను శిక్షించడం (2:2ఏ-13)**

ఇశ్రాయేలు దేశం తన తప్పును దాని పర్యవసానాన్ని తెలుసుకొనేలా దేవుడు వారిని శిక్షిస్తాడని ప్రవక్త మొదటిగా చెప్తున్నాడు. దేవుడు తన బూరయైన హోషేయ ద్వారా ప్రథమ

పురుషరూపంలో ("నేను") మాట్లాడుతున్నాడు. ఈ వాక్య భాగంలో ఇశ్రాయేలు తృతీయ పురుష స్త్రీ లింగ రూపంలో ("ఆమె" మరియు "అది") చెప్పబడింది.

> [2ఎ]"నేను దాని బట్టలు పెరికి వేసి పుట్టిన నాటివలె దానిని దిగంబరురాలిని చేసెదను, ..."

ఇశ్రాయేలు తన విగ్రహారాధనను మానుకోకపోతే *దేవుడామె వస్త్రాలను తీసివేసి అవమానం కలుగ జేస్తాడు.* పాత నిబంధనలో బహిరంగ దిగంబరత్వం ఎంతో అవమానంగా చెప్పబడింది.

> [2బి]నేను దానిని ... "పాడుపెట్టి ఎండిపోయిన భూమి వలెను ఉంచి దప్పిచేత లయము కాకుందునట్లు చేతును ..."

*దేవుడు ఇశ్రాయేలు మీదికి కరువును ఇయ్యనున్నాడు;* ఎంతగా అంటే దేశం నీళ్ళ దాహం కోసం అలమటించలా. ఇశ్రాయేలు ఐగుప్తు నుండి విడిపించబడిన తరువాత నలువది యేండ్ల అరణ్యంలో తిరుగాడినట్లు ఇప్పుడు దేవుడు ఇశ్రాయేలును అలంకార రూప అరణ్యములో తిరుగాడునట్లు చేస్తూన్నాడని ఇది తెలియజేస్తుంది.

> [4]దాని పిల్లలు జార సంతతియై యున్నారు. వారి తల్లి వేశ్యాత్వము చేసియున్నది. వారిని కన్నది అవమానకరమైన వ్యాపారము చేయునది గనుక వారియందు నేను జాలిపడను.
> [5]అది–నాకు అన్న పానములు గొఱ్ఱె బొచ్చును జనుప నారయు తైలమును మద్యమును ఇచ్చిన నా విటకాండ్రను నేను వెంటాడుదుననుకొనుచున్నది.

*దేవుడు ఇశ్రాయేలు పిల్లల మీద కనికరం చూపించడు* ఎందుకంటే, "వారు జారసంతతియైయున్నారు" (2:4). "జారసంతానం" అంటే బహుశా వారు జార సంబంధ వాతవరణంలో పెరగడం. "వారి తల్లి" అనగా ఇశ్రాయేలు జనాంగం ఇప్పుడు వీరు "వేశ్యాతనము చేసి" "అవమానకరంగా" తమ్మును తాము అన్యదేవతలకు అప్పగించుకున్నారు (2:5). వారి పిల్లలు వేశ్యలుగా మారియున్నారు. దేవుడు వారియందు "జాలిపడడు." అంటే వారిని ఇక కాపాడడు, రక్షించడు (2:4). బహుశా వారి దేశం మీదకు వచ్చు యుద్ధాల నుండి ఆయన వారిని రక్షింపడు. ఇశ్రాయేలు పోరాడునప్పుడు యుద్ధములో గాని లేదా తట స్థంగా యున్నను వారు చనిపోతారు.

అయితే, ఆశ్చర్యకరంగా, అవమానకరంగా తనకున్న అన్నపానములు, తైలము, మొదలైన సమృద్ధి అంతయు అన్యదేవతలను ఆరాధించడం ద్వారా కలిగిందని మౌనంగా చెప్పుకుంటుంది (2:5).

> [6]ముండ్ల కంచె దాని మార్గలములకు అడ్డము వేయుదును; దాని మార్గములు దానికి కనబడకుండ గోడ కట్టుదును. [7]అది తన విటకాండ్రను వెంటాడి వారిని ఎదుర్కొన లేకపోవును; ఎంత వెదకినను వారు దానికి కనబడక యుందురు. అప్పుడు అది–ఇప్పటి కంటే పూర్వమే నా స్థితి బాగుగా నుండెను గనుక నేను తిరిగి నా మొదటి పెనిమిటి యొద్దకు వెళ్ళుదుననుకొనెను.

*ఇశ్రాయేలు అన్యదేవతలను ఆరాధింపకుండా దేవుడు అడ్డుకట్టువేస్తాడు.* అది అన్యదేవతల యొద్దకు వెళ్ళకుండా దేవుడు దాని మార్గములో "ముళ్ళ కంచెను" మరియు "గోడను" ఉంచుతాడు (2:6). అది వారిని వెదికినను వారు కనబడరు (2:7). దేవుడు

దీన్ని ఏ విధంగా చేయనున్నాడు అన్నది వివరించబడలేదు. అన్యదేవతలు ఆరాధించబడు స్థలాలకు వారిని వెళ్ళనీయకుండా అడ్డుకట్టు వేయవచ్చు లేదా వారి అన్యదేవతలకు అర్పించు సామాగ్రిని వారికి అందనీయకుండా ఆయన చేయవచ్చు.

ఇశ్రాయేలు అన్యదేవతలను ఆరాధించలేక పోవడం ద్వారా ఆయన ఇశ్రాయేలు యెడల సంకల్పించిన అన్ని శిక్షలను ఆయన పూర్తి చేస్తాడు. అప్పుడు వారు దేవుని యొద్దకు తిరిగి వస్తారు. అన్యదేవతలను ఆరాధించినప్పటి కంటే ఇప్పుడే వారు ఆనందంగా ఉన్నారని అనుకుంటారు.

> [8]దానికి ధాన్య ద్రాక్షారస తైలములను విస్తారమైన వెండి బంగారములు ఇచ్చిన వాడను నేనేయని విచారింపక అది వాటిని బయలు దేవతకు ఉపయోగపరచెను. [9]కాబట్టి నా ధాన్యమును నా ద్రాక్షారసమును వాటి వాటి కాలములలో ఇయ్యక దీని యొద్ద నుండి తీసివేసెదను. దాని మానసంరక్షణార్థమైన నా గొఱ్ఱెబొచ్చును జనుపనారయు దానికి దొరకకుండ నేను ఉంచుకొందును.

ఇశ్రాయేలుకున్న ఆశీర్వాదం దేవుని నుండేనన్న విషయాన్ని ఉద్దశపూర్వకంగా మరచినందు వలన *దేవుడు ఇశ్రాయేలులో పంటను దీవించలేదు.* ఇశ్రాయేలు కున్న సమస్తమును ఎలా వచ్చిందో “ఆమె విచారంపలేదు” (2:8). అది మాత్రమే గాకుండా, దేవుడామెకు ఇచ్చిన సమస్తాన్ని అనగా ఆహారంగా నుండు ధాన్యాన్ని, ఆమెకు పానమైన ద్రాక్షారసము, ఆమె మానసంరక్షణార్థమైన “గొఱ్ఱెబొచ్చును” మరియు “జనుపనారను”[3] (2:9). వెనక్కు తీసుకోమన్నాడు.మరోమాటలో చెప్పాలంటే, దేవుడు వారి కృతజ్ఞతాలేమి, నమ్మక ద్రోహం బట్టి ప్రజల అవసరతలను విస్మరించబోతున్నాడు.

> [10]దాని విటకాండ్రు చూచుచుండగా నేను దాని పోకిరితనమును బయలుపరుతును. నా చేతిలో నుండి దాని విడిపించు వాడొకడును లేకపోవును.

*ఇశ్రాయేలు యొక్క “విటకాండ్రు” చూచుచుండగానే దేవుడు దాని యొక్క “పోకిరితనమును” “బహిర్గతం” చేయనున్నారు.* దేవుడు ఆమెను దిగంబరిగా చేయడం కంటే (2:3) ఎక్కువ గానే చేయ నున్నాడు. దాని “పోకిరితనమును బహిర్గతం చేయడం” అంటే, ఆమె అనైతిక విధానంలో నున్నవాడే దేవుడామెను బయలుపరచనున్నాడు (2:10). దాని “విటకాండ్రు” జరుగుతున్న దాన్ని చూచి వెళ్ళగొట్టబడుతారు. దేవుడు బయలుపరచిన ఆమె అవమానాన్ని కప్పెందుకు, విడిపించెందుకు ఎవరూ రారు. ఆ విధంగా దేశం దాని విట కాండ్రనుండి దూరం చేయబడుతుంది.

> [11]దాని ఉత్సవ కాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతి దినములను నియామక కాలములను మాన్పింతును.

*ఇశ్రాయేలు ఆనందించే పండుగలు, ఉత్సవ దినములకు దేవుడు అడ్డుకట్ట వేయనున్నాడు.* ఇశ్రాయేలు యొక్క ఆచార సంబంధ రోజులైన ఉత్సవ దినములు, పండుగలు, అమావాస్యలు, విశ్రాంతిదినములు, నియామక కాలములను ఇశ్రాయేలు ఆచరించకుండ చేయడం ద్వారా దేవుడు ఇశ్రాయేలును శిక్షించనున్నాడు (2:11).

> [12]– ఇవి నా విటకాండ్రు నాకిచ్చిన జీతమని అది తన ద్రాక్షచెట్లను గూర్చియు అంజూరపు చెట్లను గూర్చియు చెప్పినది గదా. నేను వాటిని లయపరతును. అడవి జంతువులు వాటిని భక్షించునట్లు వాటిని అడవివలె చేతును.

*దేవుడు ఇశ్రాయేలు యొక్క ద్రాక్ష అంజూరపు చెట్లను నాశనం చేస్తాడు.* దేవుడు ఇదివరకే ఇశ్రాయేలులోని ధాన్య పంటలను నాశనం చేస్తానని చెప్పాడు. ఇప్పుడు మరి జీవనాధారం అయిన "అంజూరం" మరియు "ద్రాక్ష" చెట్లను కూడ నాశనం చేయనున్నాడు (2:12). అవి నాశనమైన తరువాత ఇశ్రాయేలులోని ద్రాక్ష, అంజూర వనాలు అడవి వలె తయారవుతాయి. ఎదిగిన చెట్లన్నియు అడవి జంతువులకు ఆహారంగా మారుతాయి.

> [13]అది నన్ను మరచిపోయి నగలు పెట్టుకుని శృంగారించుకుని బయలు దేవతలకు ధూపము వేసి యుండుటను బట్టియు, దాని విటకాండ్రను వెంటాడి యుండుటను బట్టియు నేను దానిని శిక్షింతును; ఇది యెహోవా వాక్కు.

*దేవుడు ఇశ్రాయేలును శిక్షిస్తాడు.* ఇశ్రాయేలు "బయలు దేవతలకు ధూపము వేయుటను బట్టి" దేవుడు శిక్షిస్తాడు (2:13). "బయలు" దేవత కనానీయుల దేవత. దీన్ని ఇశ్రాయేలీయులు ఎన్నో సంవత్సారాలు నుండి ఆరాధిస్తూ వచ్చారు. అలాగే "బయలు" అనేది దేశం అనుసరించిన ప్రతి అన్యదేవతను సూచిస్తుంది (చూడండి 2:8, 17). వేశ్య తన విటకాండ్రను ఆకర్షించెందుకు నగలు పెట్టుకుని శృంగారించుకున్న రీతిగానే ఇశ్రాయేలు అన్యదేవతారాధన చేయుట ద్వారా "తన విటకాండ్రకు" అందంగా కనిపించేలా శృంగారించుకుంది. ఆమె వారిని అనుసరించిన తరువాత దేవున్ని మరచిపోయింది.

దేవుడు తన ప్రజలను ఎలా శిక్షించనున్నాడో స్పష్టంగా పేర్కొనలేదు. ఈ వాక్యం దేవుడు ఇంతకు ముందు పేర్కొన్న అన్ని శిక్షలను క్లుప్తీకరిస్తుంది లేదా దేవుడు ఇశ్రాయేలుకు ఇచ్చే ఆఖరి శిక్షకు సూచనగా దీన్ని చెప్తుండవచ్చు అనగా అష్షూరీయుల[4] చెరకు ఇశ్రాయేలు వెళ్ళడం.

*సంక్షిప్తంగా.* ఈ వైపరీత్యాలన్నీ ఇశ్రాయేలు యొక్క దోషాలను బట్టి వచ్చాయి కానీ ప్రాథమికంగా వీటి ద్వారా ఇశ్రాయేలును శిక్షించడం వలన ఆమె పశ్చాత్తాపం పొంది తన భర్తయైన దేవుని తట్టు తిరగడం వీటి ఉద్దేశం దేవుడిచ్చు శిక్ష యొక్క ప్రధాన లక్ష్యం 2:7బి లో వివరించబడింది: "ఇప్పటికంటే పూర్వమే నా స్థితి బాగుగనుండెను గనుక నేను తిరిగి నా మొదటి పెనిమిటి యొద్దకు వెళ్ళుదుననుకొనెను."[5]

### దేవుడు తన ప్రజలకు వివాహ అభ్యర్థన చేయడం (2:14–23)

రెండవదిగా, దేవుడు తన "భార్యను" తిరిగి తెచ్చుకునేందుకు ఆమెను అభ్యర్థన చేస్తున్నాడు. ఆమె యొక్క విటకాండ్ర నుండి ఆమెను తిరిగి తెచ్చుకుంటున్నాడు.

> [14]పిమ్మట దానిని ఆకర్షించి అరణ్యములోనికి కొనిపోయి అక్కడ దానితో ప్రేమగా మాటలాడుదును.

ఇశ్రాయేలు తనకు తానుగా దేవుని యొద్దకు తిరిగి వచ్చేందుకు ఆయన దానితో ప్రేమగా, "లాలనగా" మాటలాడనుద్దేశించాడు. ఆమెపట్ల ఆయనకున్న ప్రేమ ద్వారా ఆమె

ప్రేమగా ప్రతిస్పందించవచ్చు. దేవుడు ఇశ్రాయేలు యెడల తనకున్న ప్రేమను సీనాయి అరణ్యమందు ఇశ్రాయేలీయుల ప్రయాణమార్గములో చూపించిన విధంగా (2:14) తన ప్రజలను "అరణ్యములో"[6] కొనిపోనున్నాడు.

> [15]అక్కడనుండి దానిని తోడుకొని వచ్చి దానికి ద్రాక్షచెట్లనిత్తును; ఆకోరు (శ్రమగల) లోయను నిరీక్షణ ద్వారముగా చేసెదను. బాల్యమున ఐగుప్తు దేశములో నుండి అది వచ్చినప్పుడు నా మాట వినినట్లు ...

దేవుడు ఇశ్రాయేలుతో ప్రేమగా మాటలాడిన తరువాత, ఆమెకు ఆయన ద్రాక్షచెట్లనిస్తాడు (ఇంతకు ముందు ద్రాక్షచెట్లను నాశనం చేస్తాడన్న మాటకు భిన్నంగా; చూడండి 2:12). దానికి ఫలంగా, "ఆకోరు లోయ" నిరీక్షణా ద్వారముగా ఉంటుంది (2:15). "ఆకోరు" అనగా "శ్రమ," ఇక్కడే ఇశ్రాయేలీయులు హాయిలో ఓడిపోయినందుకు కారణమైన ఆకాను పాపం చేసి చంపబడ్డాడు. ఆకాను ఇశ్రాయేలీయులకు శ్రమ తెచ్చినందుకు గాను ఇదిలా పిలువబడింది (చూడండి యెహోషువా 7). ఇశ్రాయేలీయులు శ్రమలు ప్రత్యేకించి దేవుడిచ్చిన శ్రమలు నిరీక్షణా ద్వారముగా ఉండబోతున్నాయని హోషేయ చెప్తున్నాడు.[7] దేవుడు తీర్పు అనగా, ద్రాక్షచెట్లు తిరిగి ఇవ్వడం, నిరీక్షణాద్వారాన్ని తెరవడం వంటివి ఇశ్రాయేలుకు అనందాన్నిస్తాయి. ఇశ్రాయేలు ఐగుప్తు నుండి విడిపింపబడినప్పుడు, బాల్యములో విన్నట్లే దేవుని మాట వింటుంది. ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రం దాటిన తర్వాత మిర్యాము పాడిన ఆనందకీర్తనకు ఇది సూచన (నిర్గమకాండము 15).

**నూతన బంధము**

> [16]అది ఇచ్చటనుండి నా మాట వినును; నీవు– బయలు అని నన్ను పిలువక – నా పురుషుడవు (భర్త) అని పిలుతువు, ఇదే యెహోవా వాక్కు. [17]– అది ఇక మీదట బయలు దేవతల పేళ్ళను జ్ఞాపకమునకు తెచ్చుకొనకుండను అవి దాని నోట రాకుండను నేను చేసెదను.

దేవుడు ఇశ్రాయేలుతో ప్రేమగా మాట్లాడడం యొక్క ఒక ప్రతిఫలం ఏమంటే, దేవునికి, ఇశ్రాయేలుకు మధ్య నూతన బంధం ఏర్పడుతుంది. ఆ నూతన బంధానికి గుర్తుగా ఇశ్రాయేలు దేవున్ని "ఇషి" అని పిలుస్తుంది. అనగా "నా భర్త" అని పిలుస్తుంది. ఇక దేశము ఆయనను "బాలి" అని పిలువదు. అనగా "నా యజమాని" అని పిలువదు. ఇది ఇశ్రాయేలీయులు పూజించే అన్యదేవత పేరు కూడాను (2:16). దేవునితో ఇశ్రాయేలుకున్న నూతన బంధం ఇతర దేవతలను త్యజించేలా చేస్తుంది. ఇక బయలు పేరు ఇశ్రాయేలులో వినబడదు. దీన్ని బట్టి దేవున్ని తలంచుకునేందుకు అన్య దేవతయైన బయలు పేరును తలంచుకునేదని అర్థమవుతుంది.

> [18]ఆ దినమును నేను నా జనుల పక్షముగా భూజంతువులతోను ఆకాశపక్షులతోను నేలను ప్రాకు జంతువులతోను నిబంధన చేయుదును. విల్లును ఖడ్గమును యుద్ధమును దేశములో ఉండకుండ మాన్పించి వారిని నిర్భయముగా నివసింపజేయుదును.

దేవుడు తిరిగి ఇచ్చిన సమాధాన స్థితి అనునది మనుష్యునికి, జంతువులకు మధ్య సమాధానాన్ని, మనుష్యులకు, మనుష్యులకు మధ్య సమాధానాన్ని (యుద్ధం లేకుండడం)

ఇచ్చేదిగా ఉంది. ఇది సమృద్ధి, సమాధానకాలం యొక్క అలంకార వర్ణన. ఇటువంటి వర్ణనలు మెస్సీయ సంబంధిత ప్రవచనాల్లో (చూడండి యెషయా 2) కనబడుతుండగా ఇది ఏ మాత్రం ఇశ్రాయేలు యొక్క ఆశీర్వాద కాలం అనగా హోషేయ కాలం నాటిదనే చెప్తుంది.

**ఫలితము**

> [19]నీవు నిత్యము నాకుండునట్లుగా నేను నీతిని బట్టి తీర్పు తీర్చుటవలనను, దయాదాక్షిణ్యములు చూపుట వలనను నిన్ను ప్రధానము చేసికొందును. [20]నీవు యెహోవాను ఎరుగునట్లు నేను నమ్మకమును బట్టి నిన్ను ప్రధానము చేసికొందును.

దేవుడు న్యాయ విమర్శ చివరకు నిత్య వివాహానికి దారి తీస్తుంది, "నీవు నిత్యము నాకుండునట్లు నిన్ను ప్రధానము[8] చేసికొందును" అని ఆయన అంటున్నాడు. ఈ వివాహంలో "నీతి," "తీర్పు," "దయాదాక్షిణ్యములు," మరియు "నమ్మకము" ఉన్నాయి (2:19, 20).

"నీతి" (*tsedeq*) అనేది "ఒకరి యెడల ఒకరు చూపవలసిన ధర్మము."; దీని అర్థముతో, "దేవుని సూచించునప్పుడు ఇది దాదాపు 'రక్షణను' సూచిస్తుంది."[9] "న్యాయము" (*mishpat*) అనేది "కొన్ని న్యాయ నిర్ణయాల ద్వారా సమాజాన్ని క్రమంలో ఉంచడం."[10] ఇది పారదర్శకతను, నిజాయితిని సూచిస్తుంది. "దయాదాక్షిణ్యం" (*chesed*) అనేది కొన్ని తర్జుమాలలో (NRSV) "స్థిరప్రేమగా" అనువదించబడింది. ఇది "ఇచ్చేవాడు పుచ్చుకునే వాడికి మధ్య తాత్కాలిక లేదా శాశ్వత సంబంధం ఉన్నా, లేకున్నా జాలితో కరుణతో చేసే పని లేదా వైఖరి." మనుష్యులకు వర్తింపజేస్తూ దీన్ని "విధి"[11] అని అనవచ్చును. "దయ" (*ra-cham*) లేక "కనికరము" (NRSV) అనేది "ఉన్నతుడు నిస్సహాయునికి చేయు ఉపకారం." దేవుని విషయంలో "ప్రజలందరకూ దేవుడు చూపించే అపరిమిత తండ్రి ప్రేమ" [12] అని చెప్పవచ్చు."నమ్మకం" (*'emunah*) అనేది "ఒక వ్యక్తి చేయు పనిలోని విశ్వాసనీయత."[13]

దేవుడు మనుష్యులతో చేయు ప్రతి పనిలోనూ ఈ లక్షణాలు కనబడతాయి. దేవుడు ప్రధానము చేసుకున్న వారికి ఇచ్చు బహుమతులు ఇవి. ఇవి తన ప్రజల గుణ గణాలను తెలియజేస్తాయి. ఇశ్రాయేలు వీటిని గ్రహించి, అలవర్చుకున్నప్పుడు వారు దేవుని ఎరిగియుంటారు. ఆయనతో సన్నిహిత సంబంధం కలిగియుంటారు (2:20).

> [21]ఆ దినమున నేను మనవి ఆలకింతును; ఆకాశపు మనవి నేను ఆలకింపగా అది భూమి యొక్క మనవి ఆలకించును; [22]భూమి ధాన్య ద్రాక్షారస తైలముల మనవి ఆలకింపగా అవి యెజ్రెయేలు చేయు మనవి ఆలకించును.

**ఆశీర్వాదము**

దేవుడు ఇశ్రాయేలును వివాహమాడడం ద్వారా ప్రజలు ఆశీర్వదింపబడతారు. 21, 22 వచనాల్లో అలంకారములు కనబడతాయి. ఇవి దేవుడు ఇశ్రాయేలును ఫలభరిత పంటలు మేలైన కోతలతో ఆశీర్వదిస్తాడని తెలియజేస్తున్నాయి. ఈ అలంకారాలు యెజ్రెయేలును వివరిస్తూ ముగించబడ్డాయి, "ధాన్యము, ద్రాక్షరసము, తైలములు, 'యెజ్రెయేలు' అడగిన ఆశీర్వాదాన్ని ఇస్తాయి. ఇక్కడ యెజ్రెయేలు అనగా ఇశ్రాయేలు."[14]

> [23]నేను దానిని భూమియందు నా కొరకై విత్తుదును; జాలినొందని దానియందు నేను

జాలిచేసి కొందును; నా జనము కానివారితో-మీరే నా జనమని నేను చెప్పగా వారు-నీవే మా దేవుడవు అని యందురు; ఇదే యెహోవా వాక్కు.

ఇశ్రాయేలును దేవుడు తనతో ప్రధానము చేసుకొన్నందుకు కలిగిన మరో ఆశీర్వాదం, ఆయన దానిని "భూమియందు" తన కొరకు "విత్తుతాడు" (2:23), అనగా ఇశ్రాయేలుకు ఇంతకు ముందు చేసిన భూ వాగ్దానాన్ని నూతన పరుస్తున్నాడు. బహుశా ఇది యూదులు బబులోను చెర నుండి తిరిగి రావడమును గూర్చిన వాగ్దానం కావచ్చు. అప్పుడు దేవుడు ఇశ్రాయేలును తిరస్కరించక దగ్గరికి తీసుకుంటాడు. 23వ వచనములో హోషేయ యొక్క ముగ్గురు పిల్లల పేర్లు ఇయ్యబడాయి:

| *వాక్యం* | *పిల్లల పేరు* |
|---|---|
| "నేను విత్తుదును" | యెజ్రెయేలు |
| "జాలినొందని దానియందు జాలిచేసికొందును" | లోరూహామా |
| "నా జనము కానివారితో మీరే నా జనమని చెప్పుదును"[15] | లోఅమ్మీ |

ఇశ్రాయేలులో దేవుని సంబంధ వ్యవహారం చివరకు "సుఖాంతం" అయింది. దేవునితో ఇశ్రాయేలు సంబంధం పునరుద్ధరించబడాలి: వారు దేవుని ప్రజలని పిలువబడాలి. దేవున్ని తమ దేవునిగా వారు పిలువాలి.

ఈ ఆశీర్వాద ప్రవచనాలు ఎప్పుడు నెరవేరుతాయి? అవి ఇంకనూ నెరవేరాల్సియుందని, అంత్యకాలంలో ఇశ్రాయేలు ఈ విధంగా ఆశీర్వాదించబడుతుందని వేయ్యేండ్ల పాలన ముందే ఉంటుందనే వారంటున్నారు. కొంతమంది వ్యాఖ్యానకర్తలు దీన్ని మెస్సీయా కాలానికి ప్రత్యేకించి సంఘానికి సంబంధించి చెప్తారు.[16] అయితే ఈ ప్రవచనాలను మొదటి చదువరుల కాలంలో అనగా దేవుడు ఇశ్రాయేలును సమకూర్చిన కాలానికి సంబంధించినదిగా చెప్తారు.[17]

## ముగింపు

2వ అధ్యాయంలో ఇశ్రాయేలీయులకు లభిస్తున్న సందేశం ఏమిటి? ఇది దాదాపు 1 మరియు 3 అధ్యాయాల వంటిదే: ఇశ్రాయేలు వ్యభిచరించింది. అయినా దేవుడు దాన్ని ప్రేమించి తిరిగి ఆయన దగ్గరకు రావాలని ఆశించాడు. ఆ ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఆయన వారిని శిక్షించి విమర్శ చేశాడు. వారు తిరిగి ఆయన యొద్దకు వచ్చి ఆయనతో సంబంధాన్ని పునరుద్ధరించుకుంటే, ఆయన వారిని సమృద్ధిగా ఆశీర్వదిస్తాడు.

## అన్వయింపు
## హోషేయ 2

### దేవుని నుండి రెండు ఆశ్చర్యకర విషయాలు

హోషేయ రెండవ అధ్యాయం మనకిప్పుడు వింతగా తోచే రెండు ఆశ్చర్యకర విషయాలను తెలియజేస్తుంది:

(1) *దిగంబరత్వం యొక్క అవమానం* (2:3). దిగంబరిగా చేయడం అనేది అవమానంగా ఎంచబడుతుంది. అయితే ఈనాడు కొంతమంది నలుగురిలోను దిగంబరంగా కనబడడం అనేది అవమానంగా భావించట్లేదు.

(2) *ఆరాధనలోని ఆనంద భాగ్యం* (2:11). ఇశ్రాయేలు దేశం ఇకమీదట "అమవాస్యలు," "విశ్రాంతి దినములు," "ఉత్సవ దినములను" జరుపుకోకుండా కట్టడి వేస్తానని దేవుడు చెప్తున్నాడు. "ఇది శిక్షా? ఆరాధన చేయకుండా చేయడంలో శిక్ష ఏం ఉంటుంది?" అని కొంతమంది ఈనాడు ఆశ్చర్యపోతారు. ఇంకా కొంతమంది అయితే సంఘానికి రాకుండా చేయడం ద్వారా ఒక భాధ్యత తప్పిందని సంతోషపడుతారు. అయితే మన "కూడికలను" ఆరాధనలను ఒక విధిగా గాకుండా ఆనంద భాగ్యంగా, సంతోష సమయంగా భావించాలని హోషేయ 2:11 చెప్తుంది.

### మన ఆశీర్వాద మూలమును గుర్తించలేకపోవడం (2:8)

హోషేయ ప్రవక్త ద్వారా దేవుడు నిందిస్తున్న ప్రజలు తమకు కలిగిన సమృద్ధియైన ఆశీర్వాదాలకు మూలం దేవుడు కాక తాము పూజించే తమ విటకాండ్రు అయిన విగ్రహాలకు ఆపాదించారు (2:5). అయితే ఈ ఆశీర్వాదాలు దేవుని నుండి వచ్చాయి (2:8). తమ ఆశీర్వాద కారుకుడ్ని వారు గుర్తించలేకపోయారు కాబట్టి దేవుడు ఆ ఆశీర్వాదాలను వారినుండి తీసివేస్తున్నాడు (2:9).

మన అశీర్వాద కారకుడ్ని మనం ఎన్నిసార్లు గుర్తించలేకపోతున్నాము; "ప్రతి మంచి యీవియు," "సంపూర్ణమైన ప్రతి వరము" దేవుని నుండే కలుగుతుంది (యాకోబు 1:17) కాని మనం మాత్రం ప్రతి ఆశీర్వాదమును మన అదృష్టమునకు లేదా మన స్వంత సామర్థ్యానికి, తెలివితేటలకు ఆపాదించుకుంటాము. మన జీవితంలోని ప్రతి ఆశీర్వాదమునకు కారకుడ్ని గుర్తించలేకుంటే దేవునికి చెందవలసిన మహిమను మనమే తీసుకుని ఆయనను ప్రక్కన పెడుతున్నాము. దీని ద్వారానే మననుండి దేవుడు ఆశీర్వాదాన్ని వెనక్కు తీసుకోవడానికి మనమే కారణమవుతున్నాము.

---

సూచనలు

[1]బహుశా ఈ వచనం మొదట అధ్యాయపు చివరి రెండు వచనాలలకు చెందినదై యుండవచ్చు. ఆయన తిరస్కరించిన ఇశ్రాయేలును తిరిగి స్వీకరించే భాగ్యకర స్థితిని ఇది వివరిస్తుంది. తద్వారా ఆయన విడచిపెట్టిన దాన్ని మరలా వివాహమాడనున్నాడు. ఆయనవారు కాకున్నవారు ఆయన వారసత్వం అవుతారు. దయనొందని వారు మరలా దయనొందుతారు. [2]"పోరాడు" అన్నపదం (RSV)లో "వేడుకోవడం"గా అనువదించబడింది. "ఆక్షేపించడం" మరియు "ఆరోపించడం" అన్నపదాల అర్థాలు "సమాన సాధ్యతగలవి." ఎందుకంటే, "ఈ పదం కోర్టు ఎదుటి మొత్తం విధానాన్ని సూచిస్తుంది. ఇందులో సహజంగానే ఎన్నో విధాలుగా

పలకడం ఉంది" (H. D. Beeby, *Grace Abounding: Commentary on the Book of Hosea* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1989], 22). [3]జనుపనారతో నారబట్టలు తయారు చేస్తారు. [4]ఈ రెండు ప్రత్యామ్నాయాలే ఉన్నాయనేందుకు వీలులేదు. ఇశ్రాయేలును అష్షూరీయులు చెరలోనికి తీసుకుపోయినప్పుడు ఎన్నో విధాల శిక్షలు చెప్పబడ్డాయి. [5]ప్రకృతి వైపరీత్యాల ద్వారా దేవుడు ప్రజలను శిక్షించి తన వైపుకు తిరిగేలా చేయడం గురించిన మరో ఉదాహరణను ఆమోసు 4లో చూడండి. [6]2:3లో "అరణ్యం" అనేది ప్రతికూల ఆర్థంలో ఇయ్యబడింది 2:14లో సానుకూల అర్థంలో ఇయ్యబడింది. [7]G. Campbell Morgan, *Hosea: The Heart and Holiness of God* (London: Marshall, Morgan & Scott, 1948), 15-17. [8]"ప్రధానం చేయబడడం" అంటే "వివాహానికి ముందు ఒప్పందం చేయబడడం" యోసేపు మరియ కథలో వలెనే బైబిలు కాలంలో ప్రధానం అంటే దాదాపు వివాహం అయినట్లే (మత్తయి 1:18–25). [9]G. I. Davies, *Hosea*, New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1992), 86. [10]A. A. Macintosh, *A Critical and Exegetical Commentary on Hosea*, International Critical Commentary (Edinburgh: T & T Clark, 1997), 84.

[11]Davies, 87. [12]Ibid. [13]Ibid., 87-88. [14]Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 180. [15]1 పేతురు 2:10తో పోల్చండి: "ఒకప్పుడు ప్రజగా ఉండక ఇప్పుడు దేవుని ప్రజయైతిరి. ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడిన వారైతిరి." [16]హోషేయ 2 వాక్యాన్ని పౌలు రోమీయులకు 9:25, 26లోను, పేతురు 1 పేతురు 2:10లోను ఉదహరించారు కాబట్టి ఈ వాక్యం ఇప్పుడు నెరవేరిందని పౌలే అంటున్నాడు. (Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 143-45.) [17]ఇశ్రాయేలు విగ్రహారాధన నుండి పూర్తిగా వైదొలగితేనే దేవుడిచ్చిన పునరుద్ధరణ వాగ్దానం నెరవేరుతుందంటే, ఆయన వాగ్దానం ఎన్నడూ నెరవేరదు. ఎందుకంటే ఆ నియమం జరిగేలా లేదు.